గవర్నర్‌ను కలిసిన మర్రి లక్ష్మణ్ రెడ్డి

దుండిగల్, ఫిబ్రవరి 20: రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను ఎం.ఎల్.ఆర్ విద్యా సంస్థల అధినేత, వెటరన్ అథ్లెట్ మర్రి లక్ష్మణ్ రెడ్డి రాజ్ భవన్ లో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ రెడ్డి ఇటీవల ఏపీలోని కృష్ణానదిలో జరిగిన ఈత పోటీలలో పాల్గొని ద్వితీయ స్థానంలో నిలవడం పట్ల గవర్నర్ ఆయనను అభినందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సెయింట్ మార్టిన్స్ డైరెక్టర్ చంద్రశేఖర్ యాదవ్, సంతోష్, ఎక్సెల్ గ్లోబల్ సర్వీసెస్ డైరెక్టర్ శ్రీరామ్ కట్టేలా తదితరులు పాల్గొన్నారు.

పెద్ద ఎత్తున కేసుల పరిష్కారం జరగాలి

మెంబర్ సెక్రెటరీ పంచాక్షరి స్పష్టం

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, ఫిబ్రవరి 20(నమస్తే తెలంగాణ): వచ్చేనెల 8న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో అధిక కేసుల పరిష్కారానికి పోలీసు అధికారులు చర్యలు చేపట్టాలని తెలంగాణ న్యాయసేవాధికార సంస్థ మెంబర్ సెక్రెటరీ పంచాక్షరి స్పష్టం చేశారు. గత లోక్ అదాలత్‌లో దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా నిలిచిందని, వచ్చే లోక్ అదాలత్‌లోనూ తెలంగాణ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపేందుకు సమష్టిగా కృషి చేయాలని తెలిపారు. హైదరాబాద్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి మహ్మద్ అబ్దుల్ జావీద్ పాషా ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. సమావేశానికి హాజరైన పోలీసు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, రాజీ చేసుకునేందుకు వీలుండే సెక్షన్లకు సంబంధించిన కేసులను జాబితా చేసి, ఇరువర్గాలకు చెందిన కక్షిదారులకు నోటీసులు జారీ చేయాలన్నారు. లోక్ అదాలత్‌లో రాజీ చేసుకునేందుకు వారిని ప్రోత్సహించాలని, ఇరువర్గాలకు చెందిన కక్షిదారులకు నచ్చజెప్పి కేసుల పరిష్కారానికి అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో జరిమానా మాత్రమే విధించాలని, అధికారి అడిగిన ప్రశ్నకు బదులిస్తూ ఈ విషయంపై జుడీషియల్ అధికారులకు సూచనలిచ్చేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

సైబర్ నేరగాళ్లు కాజేసిన డబ్బు రికవరీ..

రూ.62.46 లక్షలు బాధితుల ఖాతాల్లో జమ

సిటీబ్యూరో, ఫిబ్రవరి 20(నమస్తే తెలంగాణ): నగరానికి చెందిన 16 మంది నుంచి సైబర్ నేరగాళ్లు కాజేసిన డబ్బు రూ.62.46 లక్షలను పోలీసులు రికవరీ చేశారు. సాంకేతిక ఆధారాల ద్వారా సైబర్ నేరస్థులు డబ్బును ఏ ఖాతాలకు మళ్లించారో గుర్తించి ఆ ఖాతాలను ఫ్రీజ్ చేశారు. లీగల్ ప్రొసీడింగ్స్ పూర్తి చేసి నగదును బాధితుల ఖాతాల్లో గురువారం జమ చేయించామని డీసీపీ కవిత వెల్లడించారు. స్టాక్ ట్రేడింగ్‌లో పెట్టుబడి పెడితే అధిక మొత్తంలో డబ్బులు వస్తాయని ఎనిమిది మంది వ్యక్తుల నుంచి రూ.12.16 లక్షలు, మనీ లాండరింగ్‌లో మీ హస్తం ఉందని, డిజిటల్ అరెస్ట్ నెపంతో ఆరుగురిని బెదిరించి రూ.47.85 లక్షలను కాజేశారు. రుణం ఇప్పిస్తామని ఓ మహిళను నమ్మించి బ్యాంకు ఖాతా నుంచి రూ.1.24 లక్షలను, కంపెనీలో పెట్టుబడి పెడితే లాభాలు వస్తాయని నమ్మించి ఓ వ్యక్తి వద్ద నుంచి రూ.1.20 లక్షలను కాజేశారు. బాధితులు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు సైబర్ నేరగాళ్ల ఖాతాలను స్తంభింపజేసి డబ్బును రికవరీ చేశారు.

తుక్కు మాటున.. గంజాయి రవాణా

- సోలోగా వందల కిలోమీటర్ల డ్రైవింగ్
- విషయం లీక్ కాకుండా జాగ్రత్తలు
- ఏపీ టూ మహారాష్ట్రకు యథేచ్ఛగా మత్తు పదార్థం
- నిందుతిడి అరెస్ట్ - రూ. 1.05 కోట్ల సొత్తు స్వాధీనం

సిటీబ్యూరో, ఫిబ్రవరి 20(నమస్తే తెలంగాణ): ఒకే ఒక్కడు.. కంటెయినర్లో తుక్కు మాటున గంజాయిని ఏపీ నుంచి హైదరాబాద్ మహా నగరం మీదుగా మహారాష్ట్రకు తరలిస్తూ రాచకొండ పోలీసులకు అంతరాష్ట్ర గంజాయి స్మగ్లర్‌గా పట్టుబడ్డాడు. ఇది వరకే రెండుసార్లు ఇలా గంజాయి స్మగ్లింగ్ చేసిన అనుభవంతో మూడోసారి కూడా అలాగే చేద్దామని వెళ్లి మహేశ్వరం జోన్ ఎస్‌ఓటీ పోలీసులకు దొరికిపోయిండు. ఎల్బీనగర్‌లోని సీపీ క్యాంప్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాచకొండ సీపీ సుధీర్ బాబు ఇందుకు సంబంధిత వివరాలను వెల్లడించారు. మహారాష్ట్రలోని పూణేకు చెందిన అహ్మద్ గులాబ్ షేక్ డ్రైవర్. ఆర్థిక పరిస్థితులు బాగోలేక ఈజీ మనీ సంపాదనకు గంజాయిని స్మగ్లింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. ఇందులో భాగంగానే పూణేకు చెందిన వైభవ్, దేవలను కలిసి గంజాయి రవాణా విషయంపై మాట్లాడారు. తమకు ఆంధ్రప్రదేశ్‌లోని వైజాగ్ నుంచి గంజాయిని తెచ్చి ఇస్తే ఒకో ట్రిప్పుకు రూ.3 లక్షలు ఇస్తామంటూ వైభవ్, దేవలు ఒప్పందం చేసుకున్నారు. దీంతో అహ్మద్ గులాబ్ తన వద్ద ఉన్న టాటా కంటెయినర్(ఎంహెచ్-16-సీడీ-2076)లో స్క్రాప్ వేసుకుంటాడు. తాను ఒక్కడే డ్రైవ్ చేసుకుంటూ ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లాడు. తన వద్దనున్న తుక్కులో గంజాయి ప్యాకెట్లను కలిపేసి తిరిగి అరకు, రాజమండ్రి, సత్తుపల్లి, ఖమ్మం మీదుగా హైదరాబాద్ వైపు వచ్చి ఓఆర్ఆర్ మీదుగా మహారాష్ట్ర రూట్‌లో వెళ్లిపోతుంటాడు. ఇతడు ఒక్కడే ఎంత దూరమైనా డ్రైవ్ చేసుకుంటూ వెళ్తాడు. క్లీనర్‌ను, ఇతరులను ఎవరిని నమ్మడు. తన వాహనంలో గంజాయి ఉన్న విషయం బయటకు పొక్కుతుందనే భావనతో ఒక్కడే లారీలో ఉంటాడు. ఈ క్రమంలోనే ఒకసారి 200, మరో సారి 150 కిలోల గంజాయిని మహారాష్ట్రకు తరలించి వైభవ్, దేవలకు అప్పగించాడు. ఇటీవల మరోసారి గంజాయి రవాణా చేసేందుకు సిద్ధమై విశాఖపట్టణం వెళ్లాడు. అక్కడ బుజ్జిబాబు అనే వ్యక్తిని కలిసి అతని వద్ద 300 కిలోల విలువైన 138 గంజాయి ప్యాకెట్లను తన కంటెయినర్లో దాచుకొని తిరిగి మహారాష్ట్రకు పయనమయ్యాడు. అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓఆర్ఆర్ వద్దకు ఈ కంటెయినర్ గురువారం రాగానే మహేశ్వరం ఎస్‌ఓటీ, అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు సంయుక్తంగా లారీని ఆపి తనిఖీలు చేయడంతో అందులో ఉన్న గంజాయి ప్యాకెట్లు బయటపడ్డాయి. ఈ మేరకు రూ.1.05 కోట్ల విలువైన 300 కిలోల గంజాయి, కంటెయినర్లను స్వాధీనం చేసుకొని, నిందితుడిని అరెస్ట్ చేశారు. గంజాయి సరఫరా చేసిన వాడితో పాటు మహారాష్ట్రలో గంజాయి విక్రయాలు చేస్తున్న వారి గుర్చి ఆరా తీస్తున్నామని, ఆయా రాష్ట్రాల పోలీసుల సహకారంతో వారిని కూడా అరెస్ట్ చేస్తామని సీపీ వెల్లడించారు.

తుంగభద్రలో యువ వైద్యురాలు గల్లంతు

స్నేహితులతో కలిసి విహార యాత్రకు వెళ్లిన యువతి

కొద్దిసేపు ఈత కొట్టి, నీటి ప్రవాహంలో కొట్టుకుపోయిన అనన్యా రావు

ఆచూకీ కోసం.. గజ ఈతగాళ్లతో పోలీసుల అన్వేషణ

దూలపల్లి ఎలా మైసిన్ లో విషాద ఛాయలు

అనన్య రావు (ఫైల్)

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 20: సరదాగా స్నేహితులతో కలిసి విహార యాత్రకు వెళ్లిన ఓ యువ వైద్యురాలు, కర్ణాటకలోని తుంగభద్ర నదిలో ఈత కోసం దూకగా ప్రవాహం ఎక్కువై గల్లంతైన ఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. బాధితురాలి కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన ప్రకారం, మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో దూలపల్లిలో ఎలా మైసిన్ గ్రేటెడ్ కమ్యూనిటీలోని రెండో ఫేస్ -2 విల్లా నం.303లో ఉంటున్న హనుమాన్ రావుకు ఇద్దరు కుమార్తెలు. వీరిలో చిన్న కుమార్తె అనన్యా రావు(26) నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రి లో ఫిజీషియన్‌గా పని చేస్తుంది. విధి నిర్వహణలో తీవ్ర ఒత్తిడికి గురి కావడంతో సరదాగా తన స్నేహితులతో కలిసి విహార యాత్రకు ప్లాన్ చేసుకుం ది. తన ఇద్దరు స్నేహితులు సాత్విన్, హషితతో కలిసి కర్ణాటకలోని హంపీ టూర్‌కు వెళ్లారు. అక్కడున్న పర్యాటక ప్రదేశాలను చూసిన వీళ్లు, మంగళవారం ఫిబ్రవరి 18న రాత్రి సణాపుర గ్రామంలోని ఓ గెస్ట్ హౌస్‌లో బస చేశా రు. బుధవారం ఫిబ్రవరి 19న మధ్యా హ్నం సమయంలో తుంగభద్ర నదికి వెళ్లారు. అక్కడికి వెళ్లిన అనన్యా రావు.. సరదాగా ఈత కొట్టాలనుకునుకుంది. అందుకు సుమారు 25 అడుగుల ఎత్తు గల బండరాయి నుంచి అనన్య నదిలో దూకింది. అప్పటి వరకు ఒడ్డున ఉన్న తన స్నేహితులు సెల్ ఫోన్లో వీడియోలు తీస్తున్న క్రమంలో కాసేపటికే నదిలో ప్రవాహం ఎక్కువవటంతో.. ఆ ప్రవాహంలో వైద్యురాలు కొట్టుకుపోయింది. అనన్యా రావు కొట్టుకుపోతుండటాన్ని గమనించిన స్నేహితులు.. ఆమెను రక్షించేందుకు ప్రయత్నించారు. కానీ, ప్రవాహం ఎక్కువగా ఉండటంతో చూస్తుండగానే.. అనన్యా రావు కనిపించకుండాపోయింది. అప్రమత్తమైన ఆమె స్నేహితు లు.. పోలీసులకు సమాచారం ఇచ్చారు. రంగంలోకి దిగిన పోలీసులు.. హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకుని గాలిం పు చర్యలు చేపట్టారు. గజ ఈతగాళ్లు, అగ్నిమాపక సిబ్బంది సాయంత్రం వర కు ప్రయత్నించడంతో ఆలస్యంగా అన న్య మృత దేహం లభించినట్లు సమాచారం. కాగా, కుటుంబంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది.

ఆర్థిక ఇబ్బందులు.. ఆపై అవసరానికి అడ్డదారులు

రూ.6 లక్షల నిషేధిత పదార్థాలు, సెల్‌ఫోన్‌తో యువతి అరెస్ట్

మరో నిందితుడు ఆఫ్రికన్ కోసం పోలీసుల గాలింపు

విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ

శేరి లింగంపల్లి, ఫిబ్రవరి 20: బెంగళూరులో ఓ కార్పొరేట్ సంస్థలో మంచి ఉద్యోగం, తనతో చదువుకునేందుకు వచ్చిన ఆఫ్రికా వ్యక్తితో పరిచయం, ఆర్థిక అవసరాలు తనని డ్రగ్స్ సరఫరాదారుగా మార్చింది. మొదట కేవలం తాను ఉంటున్న గదిలో డ్రగ్స్ నిల్వ ఉంచుకున్న యువతి, అనంతరం డబ్బు కోసం ఆఫ్రికా వ్యక్తి చెప్పిన వ్యక్తులకు డ్రగ్స్ సరఫరా చేయడం ప్రారంభించింది. ఇదే తరహాలో నగరానికి నిషేధిత ఎండీఎంఏ డ్రగ్స్‌ను తీసుకొని వచ్చి, ఇక్కడ కొంత మందికి డ్రగ్స్ అందజేసే క్రమంలో పోలీసులకు పట్టుబడింది. మియాపూర్ పోలీసులు, టీజీ నాబ్ పోలీసులతో కలిసి మియాపూర్లో ఓ యువతిని వలపన్ని పట్టుకోగా, యువతి వద్ద నుంచి 60 గ్రాముల నిషేధిత ఎండీఎంఏ డ్రగ్స్‌ స్వాధీనం చేసుకున్నారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని మియాపూర్లో చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన వివరాలను మాదాపూర్ డీసీపీ కార్యాలయంలో డీసీపీ వినీత్, టీజీ నాబ్ డీఎస్పీ హరిచంద్రారెడ్డి గురువారం వెల్లడించారు. జార్ఖండ్‌కు చెందిన శతాబ్ది మన్నా(28) 2019లో బీబీఏ గ్రాడ్యుయేషన్ చేసేందుకు కర్ణాటక రాష్ట్రం బెంగళూరుకు వెళ్లింది. అక్కడే చదువు పూర్తి చేసిన శతాబ్ది ఓ కార్పొరేట్ సంస్థలో ఉద్యోగం చేస్తూ బెంగళూరులోని సోలా దేవనహళ్లి ప్రాంతంలో ఓ ఇళ్లు అద్దెకు తీసుకొని ఉంటుంది. కాగా, ఆఫ్రికా నుంచి చదువు కోసం భారత్ వచ్చి బెంగళూరులో ఉంటూ అంతరాష్ట్ర డ్రగ్స్ సరఫరాదారుడిగా మారిన వారెన్ కొకరాంగతో 2024లో శతాబ్దికి పరిచయం ఏర్పడింది. శతాబ్దికి ఉన్న ఆర్థిక సమస్యల కారణంగా కొకరాంగ ఇచ్చిన డ్రగ్స్‌ను తన ఇంట్లో భద్రపరిచేందుకు అంగీకరించింది. ఇదే క్రమంలో కొకరాంగ చెప్పిన వ్యక్తులకు 100, 200 గ్రాముల చొప్పున డ్రగ్స్ సరఫరా చేసేది. అనంతరం, కొకరాంగో ఆదేశాలతో బెంగళూరు, చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో డ్రగ్స్ సరఫరా చేయడం ప్రారంభించింది. ఇదే తరహాలో బెంగళూరులో మారుతి మనోహర్ అనే డ్రగ్స్ వ్యాపారికి సైతం పలుమార్లు ఎండీఎంఏ సరఫరా చేసింది. కాగా, తెలంగాణలో డ్రగ్స్ సరఫరా మీద పోలీసులు ఉక్కుపాదం మోపుతుండటంతో నగరానికి చెందిన కొందరు ఎండీఎంఏ డ్రగ్స్ కోసం కొకరాంగను సంప్రదించారు. అదే సమయంలో బెంగళూరు పోలీసుల దృష్టి వీరి కదలికల మీద పడటంతో నగరానికి మకాం మార్చాలని పథకం వేశారు. వీరి పథకంలో భాగంగా నగరంలో డ్రగ్స్ కోసం వీరిని సంప్రదించిన వారికి డ్రగ్స్ అందజేసేందుకు శతాబ్ది నగరానికి వచ్చింది. ఈ క్రమంలో మియాపూర్లో డ్రగ్స్‌తో ఉన్న శతాబ్ది సమాచారం టీజీనాబ్ అధికారులకు తెలియడంతో వారు మియాపూర్ పోలీసులతో కలిసి బుధవారం దాడి చేశారు. డ్రగ్స్ సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్న శతాబ్ది మన్నాను అదుపులోకి తీసుకొని గాలించగా, ఆమె వద్ద రూ.6లక్షల విలువైన 60గ్రా. ఎండీఎంఏ డ్రగ్స్ లభించింది. పోలీసులు ఆమె వద్ద నుంచి 60 గ్రాముల ఎండీఎంఏను, ఓ సెల్ఫోన్ను స్వాధీనం చేసుకున్నారు.

కార్లు అద్దెకు తీసుకుని... ఓనర్ లా అమ్ముకుంటాడు ..

కార్లను అద్దెకు తీసుకుని...అమ్ముకుంటున్న నిందితుడు రిమాండ్

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 20: కార్లను అగ్రిమెంట్ పద్ధతిలో అద్దెకు తీసుకుని వాటిని అమ్ముకుంటున్న వ్యక్తిని జగద్గిరిగుట్ట పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. బాలానగర్ డీసీపీ కార్యాలయంలో గురువారం ఏర్పాట చేసిన సమావేశంలో డీసీపీ సురేశ్ కుమార్, బాలానగర్ ఏసీపీ హన్మంత రావు, జగద్గిరిగుట్ట సీఐ నర్సింహ, డీఐ అంజయ్యలు వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన అప్పరి విశ్వ ఫణీంద్ర గాజుల రామారం దేవేందర్ నగర్ చివకల రమణ, రెడ్డి వెంకటేశ్ లతో కలిసి వీవీఆర్ ట్రావెల్స్ పేరిట ట్రావెల్స్ వ్యాపారం ప్రారంభించాడు. విశ్వఫణీంద్ర జగద్గిరిగుట్టకు చెందిన శశిధర్ వద్ద 2024 అక్టోబర్ నెలలో అగ్రిమెంట్ పద్ధతిలో కారును అద్దెకు తీసుకుని నెలకు రూ.23 వేలు ఇచ్చేలా ఒప్పందం కుదుర్చుకున్నాడు. అనుకున్న విధంగానే రెండు నెలలు సక్రమంగా అద్దె చెల్లించాడు. 2025 జనవరి నెలలో అద్దె ఇవ్వకపోగా రేపు, మాపంటూ నెట్టుకొస్తున్నాడు. దీంతో అనుమానం వచ్చిన శశిధర్ విశ్వ ఫణీంద్ర కార్యాలయం వద్దకు వెళ్లగా, తాళం వేసి ఉంది. అక్కడ వాకబు చేయగా అతను ఇదే తరహాలో మరికొంత మందిని నమ్మించి బురిడీ కొట్టించినట్లు తెలిసింది. వెంటనే శశిధర్ ఈ విషయమై జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించి విశ్వ ఫణీంద్రను అదుపులోకి తీసుకున్నారు.

ఇదే తరహాలో 32 కార్లు..

విశ్వ ఫణీంద్ర ఇదే తరహాలో మొత్తం 32 కార్లను తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్లో తక్కువ ధరకు విక్రయించినట్లు పోలీసులు తెలుసుకుని రూ.2.5 కోట్ల విలువ చేసే 28 కార్లను స్వాధీనం చేసుకున్నారు. కాగా, ఈ కేసులో నిందితులుగా ఉన్న రమణ, సత్యనారాయణ, వెంకటేష్లు పరారీలో ఉన్నారు. అప్పరి విశ్వ ఫణీంద్రను పోలీసులు గురువారం రిమాండుకు తరలించారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన జగద్గిరిగుట్ట ఇన్‌స్పెక్టర్ కె.నర్సింహ. డీఐ ఎం.అంజయ్య, ఎస్సై శంకర్, ఏఎస్సై రమణ, హెడ్ కానిస్టేబుల్ అంజిబాబు, పురందాస్, కానిస్టేబుళ్లు నరేశ్ కుమార్, చిరంజీవి, నరేశ్ లను డీసీపీ అభినందించి రివార్డులు అందజేసి అభినందించారు.

ఖైరతాబాద్ పరిధిలో గురువారం పెద్ద ఎత్తున ట్రాఫిక్ స్తంభించినది. కాగా ఈ మార్గంలో వెళ్లే వాహన చోదకులు ఇబ్బంది పడ్డారు.

ఉద్యమ కారులకు ఇంటిస్థలాలివ్వాల్సిందే

కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉద్యమకారుల ఫోరం అల్టిమేటం

జవహర్‌నగర్, ఫిబ్రవరి 20: పస్తులుండి లాఠీ దెబ్బలిని తెలంగాణ ఉద్యమం చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం తమకు ఇళ్ల స్థలాలివ్వాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డిమాండ్ చేసింది. ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ నేతృత్వంలో జవహర్‌నగర్ కార్పొరేషన్ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు పిన్నోజు సుధాకర్‌చారి ఆధ్వర్యంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరుతూ గురువారం సీఎం రేవంత్‌రెడ్డికి పోస్టుకార్డు ఉద్యమ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సుధాకర్‌చారి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకాలకు 250గజాల ఇంటిస్థలంతో పాటు నాలుగు గదుల ఇల్లు నిర్మించి అందజేయాలని పేర్కొన్నారు. ఉద్యమంలో పని చేసి లబ్ధిపొందని వారికి తెలంగాణ సంస్కృతి సారధిలో వివిధ శాఖల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు చేయాలని కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డికి పోస్టుకార్డులు రాసి పోస్టుడబ్బాలో ఉత్తరాలు రాసి వేశారు. ఈ కార్యక్రమంలో ఆనందాస్ ప్రకాష్, కూటికంటి వెంకటేష్, కుమ్మరి నర్సింహ, సత్యనారాయణ, ఆకుల నర్సయ్య, పాము భాస్కర్, పరుశురాం, ఎల్లస్వామి, సోమయ్య, మహేశ్, కాసీం, చంద్రశేఖర్, నర్సింహయాదవ్, కృష్ణయాదవ్, నరేష్‌యాదవ్, రమేష్‌చారి, పుష్ప, మహేశ్వరి, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

ఎల్లా దాస్ (ఫైల్ ఫోటో)

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి20: రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం, సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం జోగిపేట్ గ్రామానికి చెందిన గంజి ఎల్లాదాస్ (41) కుటుంబ సభ్యులతో నగరానికి వలస వచ్చి మేడ్చల్ కండ్లకోయలో కొన్ని రోజులుగా నివాసం ఉంటున్నారు. తన ద్విచక్ర వాహనంపై మేడ్చల్ నుంచి కొంపల్లి వైపు వస్తుండగా మార్గమధ్యలో రాజరాజేశ్వరి టెంపుల్ వద్దకు రాగానే అతి వేగంగా నిర్లక్ష్యంగా వచ్చిన డీసీఎం ఢీకొట్టింది. దీంతో గంజి ఎల్లా దాస్ నడుముకు బలమైన గాయం కావడంతో స్థానిక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. బాధిత మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

చెరువులో మునిగి యువకుడి మృతి

కీసర, ఫిబ్రవరి 20; చిన్ననాటి స్నేహితుల కోసం వచ్చి వారిని కలిసిన ఆనందంలో చెరువులో సరదాగా నీళ్లల్లో ఆడేందుకు వెళ్లి ఓ యువకుడు మృతిచెందిన సంఘటన కీసర పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కీసర సీఐ శ్రీనివాస్ కథనం ప్రకారం ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. విశాఖపట్నానికి చెందిన సూర్యదేవ్ (26) తన పుట్టిన రోజు జరుపుకునేందుకు ఈనెల 19వ తేదీన తన చిన్ననాటి స్నేహితులు అయిన దినేష్, కాలేషా, లోహిత్, తేజలను కలువడానికి హైదరబాద్ వచ్చాడు. అదే రోజు గచ్చిబౌలిలో పుట్టినరోజు చేసుకొని తోటి స్నేహితులతో సరదాగా గడిపాడు. అక్కడి నుంచి మధ్యాహ్నం 1గంట నుంచి 2గంటల మధ్యలో దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధి యాద్గార్‌పల్లిలోని అండర్ మూన్ చెరువు వద్దకు చేరుకొన్నారు. చెరువులో నిండా నీరు కనిపించడంతో సరదాగా స్నానం చేద్దామని సూర్యదేవ్ సాయంత్రం సమయంలో చెరువులోకి దిగారు. ప్రమాదవశాత్తు అతను నీట మునిగి మృతి చెందాడు. ఈ విషయాన్ని తోటి స్నేహితులు కీసర పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని చు మృతదేహాన్ని బయటికి తీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. ఈ కేసును కీసర పోలీసులు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.

ఇసుక అక్రమ వ్యాపారంపై పోలీసు నజర్

ఆరు రోజుల్లో 26 కేసులు, 57 మంది అరెస్ట్, 8 వాహనాలు సీజ్

సిటీబ్యూరో, ఫిబ్రవరి 20(నమస్తే తెలంగాణ): ఇసుక అక్రమ వ్యాపారంపై నగర పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఈ నెల 14వ తేదీ నుంచి 19వ తేదీ వరకు నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌తో 1196 టన్నుల అక్రమంగా రవాణా చేస్తున్న ఇసుకను స్వాధీనం చేసుకున్నారు. ఆరు రోజులుగా చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌తో అక్రమ తవ్వకాలు, రవాణాకు సంబంధించి 26 కేసులు నమోదు చేయగా, 57 మందిని అరెస్ట్ చేశారు. అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నఎనిమిది వాహనాలను సీజ్ చేశారు. అనధికార ఇసుక రవాణాతో సహా చట్ట విరుద్ధంగా కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ హెచ్చరించారు. శాంతి భద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

పోకిరీల భరతం పట్టిన షీ టీమ్స్

పోలీసుల అదుపులో 247 మంది..

సిటీబ్యూరో, ఫిబ్రవరి 20(నమస్తే తెలంగాణ): నాంపల్లి ఎగ్జిబిషన్‌లో మహిళలు, యువతులకు ఇబ్బంది కలగకుండా షీ టీమ్స్ ప్రత్యేకంగా మాటు వేసి ఆకతాయిల ఆట కట్టించింది. గత నెల 3 నుంచి ఈ నెల 17వ తేదీ వరకు జరిగిన నుమాయిష్ ఎగ్జిబిషన్‌లో దాదాపు 247 మంది పోకిరీలను షీ టీమ్స్ అదుపులోకి తీసుకుంది. ఎగ్జిబిషన్‌లో పోకిరీలు చేసిన వెకిలి చేష్టలకు సంబంధించిన పూర్తి ఆధారాలను సేకరించి 37 కేసులు నమోదు చేసినట్లు షీ టీమ్స్ అధికారులు తెలిపారు. మరో 190 మంది పోకిరీలను హెచ్చరించి, కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. పట్టుబడ్డ పోకిరీలలో కొందరికి 2 రోజుల జైలు శిక్షతో పాటు జరిమానాను కోర్టు విధించింది. ఈవ్ టీజింగ్‌తో పాటు అభ్యంతరకరమైన తీరులో ప్రవర్తించిన 223 మంది మేజర్లు, 24 మంది మైనర్లు ఉన్నారని అధికారులు పేర్కొన్నారు. నుమాయిష్ జరిగినన్ని రోజులు షీ టీమ్స్ ప్రత్యేకంగా పని చేశాయని తెలిపారు.

ప్రేమ పేరుతో బాలికపై లైంగిక దాడి

వెంగళరావునగర్, ఫిబ్రవరి 20: ప్రేమ పేరుతో బాలికను లోబర్చుకుని పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడో కామాంధుడు. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం, ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతున్న బాలిక(17) కాలేజ్‌కు రాలేదని అధ్యాపకురాలి నుంచి బాలిక తండ్రికి ఫోన్ చేసి చెప్పారు. ఆలస్యంగా ఇంటికొచ్చిన బాలికను నిలదీయగా రహ్మత్ నగర్‌కు చెందిన క్యాబ్ డ్రైవర్ సాయి కుమార్(23)తో ట్యాంక్ బండ్‌కు వెళ్లానని అంగీకరించింది. గతంలో సాయి కుమార్ మూడు సార్లు బాలిక ఇంటికెళ్లి గడిపి వచ్చాడు. గతేడాది డిసెంబర్‌లో ప్రపోజ్‌చేసినట్టు, బాలిక తండ్రి ఆసుపత్రిలో చికిత్స పొందేటప్పుడు బుధవారం రాత్రి నేరుగా బాలిక ఇంట్లోనే గడిపేసి వెళ్లినట్టు తెలిపారు. ఇంట్లో ని ఒకటో ఫ్లోర్‌లో ఉండేటప్పుడు శారీరకంగా కలుసుకున్నట్లు బా లిక చెప్పింది. మాయమాటలతో మభ్యపెట్టి తన కుమార్తె జీవితం తో చెలగాటమాడిన సాయి కుమార్‌పై చర్యలు తీ సుకోవాలని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో బాధితులు పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ASTROLOGY

★శ్రీ శివ పంచాక్షరీ పీఠం: శ్రీ రామశర్మ 40 సం॥ అనుభవం, విద్యా, వ్యాపారం, వివాహం, ఉద్యోగం, ఆరోగ్యం, ప్రేమవివాహం, రాజకీయం, రియల్ ఎస్టేట్ మొ॥ సమస్యలకు 100% పరిష్కారం. 7702139917. NT-327474

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-326646

★మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916 స్పాట్ క్యాష్. NT-330701

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296. NT-329032

★సుశీల్ ఫౌండేషన్ ఓల్డేజ్ హోం: ఇంటి వాతావరణం, శాకాహార భోజనం, వ్యక్తిగత శ్రద్ధ, డాక్టర్, నర్స్, ఆయా, అటెండర్ సౌకర్యం. మియాపూర్, Hyd. 9030008981. NT-339216

WATER PROOFING

★శ్రీ సాయి భవానీ వాటర్ ప్రూఫింగ్: సీలింగ్, సైడ్‌వాల్స్, టెర్రస్, సీలింగ్, వాటర్ ట్యాంక్, సంప్, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజైనా 10 సంవత్సరాల వారంటీతో చేయబడును. 9948270898. NT-329018

PEST CONTROL

★KS పెస్ట్ కంట్రోల్ టెర్మిట్:10 సం॥ల గ్యారెంటీ, చెదలు, బొద్దింకలు, నల్లులు, బల్లులు, కిచెన్ జెల్ రీజనబుల్ ధరల్లో. 9494914020, 8074500886. NT-327477

TRAINING

★ఫోటోషాప్ ఉపయోగించి ఆల్బం డిజైన్ చేయడం నేర్చుకోండి. మీ ఇంటి వద్దనే ఉంటూ నెలకు 50 వేల నుండి లక్ష వరకు సంపాదించే వెడ్డింగ్ ఆల్బం డిజైనింగ్‌ను ఉపాధిగా చేసుకోండి. Ph: 9010292255. NT-329852

PLOT FOR SALE

★HMDA Open Plots @ Kothur, 3 Km. to Banglore Highway. Farm Plots (3, 6, 9 Gunta) with Luxury Resort, Close to RRR, Near Tupran. Contact: 9908623214. NT-327471

★ఆర్గానిక్ ఫార్మ్‌ల్యాండ్, నియర్ యాదగిరిగుట్ట for S.Y. 2,999/- available 5 గుంట, 10 గుంటలు 1/2 ఎకరా 1 ఎకరా మోర్ కాంటాక్ట్ డీటెయిల్స్.6304274859. NT-326649

★Srisailam Highway DTCP / Rera / Bank Loan Fecelities Commercial / Residential 100 Feet Road Facing Ready to Construction Plots. Ph: 8247506883 / 6301885921. NT-329085

★Srisailam Highway DTCP / Rera / Bank Loan Fecelities Commercial / Residential 100 Feet Road Facing Ready to Construction Plots. Ph: 8247506883 / 6301885921. NT-330575

WANTED

jobs Apply Now!

★సొంత కారు ఉండి, HMDA & RERA & అపార్ట్‌మెంట్స్ & ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు అనుభవం కలిగిన SMMS / AGMS / DGMS / GMS కావలెను. 7981217883. NT-329207

★Wanted Marketing Associates/ Excutives/Telecallers for Sri Sai Suman Developers Earn Good income. 8247506883 / 6301885921. NT-329086

WANTED SECURITY GUARDS

★అజీజ్ నగర్ సమీపాన ప్రముఖ ఇంటర్నేషనల్ స్కూల్‌కి సెక్యూరిటీ గార్డులు కావలెను. Q: 10th, Age: 18-45, జీతం: 14K + Food + వసతి. స్టేషన్ (లేదా) గ్రామ సర్పంచి నుండి క్లియరెన్స్ లెటర్ Must. M.J. మూర్తి, 9849079995, 9848503670. NT-327487

MULTIPLE EARNINGS

★Learn & Earn Training 4 Girls, Women, Boys, Men @ Your Free Time with Instant Profits in Gold, Currencies (All Countries), Lands (Flats, Villas, Shops, Hotels), Trading (O2C), SMS / Call: 8919835672. NT-327481

CHANGE OF NAME

★I, TALLAPALLI LAKKI, S/o. Tallapalli Ramesh, D.O.B.: 18/04/2009, Occupation: Student, for the purpose of correction of wrong entries occurred in Aadhar Data Record due to parental mistakes. Shall henceforth be known as TALLAPALLI ANISH, S/o. Tallapalli Ramesh. NT-329119

CHANGE OF NAME

★I, SHAGA THARAKAMMA alias PALLE ARUNA alias SHAGATARAKAMMA, W/o. Palle Mallareddy, Residing at: 7-119/A, Amudala Bazar, Narayanapur, Yadadri Bhuvanagiri, Telangana-508 253, have Changed My Name to PALLE ARUNA for all future purposes. NT-36769

★I, MADDIKUNTLA GEETHA/ MADDIKUNTLA GEETHA REDDY, W/o. Maddikuntla Madhu Sudhan Reddy, R/o. 6-1-70/1 and A-256, Hill Colony, Vanasthalipuram, Hayath Nagar, RR Dist., TS. Changing Name as GEETHA BETHI. NT-329120

★I, YANALA MADHAN REDDY, S/o. Yanala Krishna Reddy, H.No. 20-77, Market Road, West Nakrekal, NLG. Change My Name from YANALA MADHAN to YANALA MADHAN REDDY for all purposes. NT-330578

LOST

★I, RAMINENI RAGHUVEER, S/o. Arjun Rao, R/o. Plot No. 258, Flat No. 301, Sarada Nest, Deepti Sreenagar, Madinaguda, Miyapur, Hyderabad-500 049, T.S., hereby inform that I have Lost My Original Sale Deed Document bearing No: 19452/2006, SRO Moosapet, Rangareddy, while traveling from Miyapur to Madinaguda. If anybody found, pls. Call: 9848011997. NT-329809

★I, PANTAGANI LAKSHMIKALA, D/o. Late Pantagani Prabhakar Rao, R/o. H.No. 20-1648, Near Chandanagar MMTS Stop, Papireddy Colony, Chandanagar, Serlingampally, R.R. Dist., T.S-500 019. I Lost My Passport No: T8129396, while travelling from Miyapur to Chandanagar. If anybody found, pls. Call: 9177422263. NT-329809

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) | ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L: 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777209
L.B.నగర్, వనస్థలిపురం : 9182777808
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205